క్లుప్తంగా

ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి

కలెక్టర్ రాజర్షిషా



విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ కలెక్టరేట్: మహిళలు ఆత్మరక్షణ కోసం కరాటే వంటి విద్య నేర్చుకోవడం హర్షనీయమని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇటీవల సిద్దిపేట జిల్లాలో జరిగిన మొదటి జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్–2023 పోటీలో మెదక్ పట్టణానికి చెందిన నామనితన్య మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమెను అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, కలెక్టర్ అభినందించారు. 16 ఏళ్ల లోపు బాలికలకు గత నెల 26న సిద్దిపేటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి బాలికలు పాల్గొన్నారు. మెదక్‌జిల్లా నుంచి గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నితన్య హాజరై కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడం సంతోషంగా ఉందన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఉపాధి పని నిధుల్లో భాగంగా గ్రామంలో పలు వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తీగల జ్యోతి శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కార్యదర్శి ప్రేమ, గ్రామ అధ్యక్షుడు దుర్గయ్య, వార్డు సభ్యులు నవీన, హబీబ్, మంజుల, రాజు, ఏఎన్ఎం సంతోష, మండల కోఆప్షన్ మెంబర్ గౌస్, మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, గ్రామస్తులు ఎల్లం యాదవ్, మురళి, నర్సింలు,మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి పథకం వరమని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గజగట్లపల్లి, మడూర్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం గజగట్లపల్లి గ్రామంలో యాదగిరి అనే పార్టీ కార్యకర్త చనిపోగా అతని కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధవిరాజు, సర్పంచ్ మీనారవీందర్, నర్సమ్మ, బీఆర్ఎస్ నాయకులు రాజు, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

మెదక్ రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో రూ. 10 లక్షలు, గుట్టకిందపల్లి గ్రామంలో రూ. 5 లక్షల సీడీపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆదేవిధంగా హవేళిఘనాపూర్ మండలంలోని రాయిన్‌చెర్వు గ్రామంలో నిర్వహించిన ఆంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

నేడు పెద్దశంకరంపేటలో సర్వసభ్య సమావేశం

పెద్దశంకరంపేట(మెదక్): పేట మండల సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రఫిఖ్ ఉన్నీసా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆమె కోరారు.

పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ ప్రధాన రహదారిపై శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, మహిళలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై రూ. 50 పెంచడం సరైంది కాదన్నారు. ఇప్పటికే పేదలకు, మధ్యతరగతి ప్రజలకు గ్యాస్ సిలిండర్ భారం ఎక్కువైందని, గ్యాస్‌పై మరో 50 పెంచడం సమంజసం కాదన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశోక్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, రాందాస్‌గూడ సర్పంచ్ యాదగిరి, నాయకులు దుర్గారెడ్డి, ఎస్.పోచయ్య, రామకిష్టయ్య, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని 765డీ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీపీ రాజునాయక్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో రాస్తారోకో చేశారు. రాస్తారోకోలో అదనపు కలెక్టర్ రమేశ్ కారు ఉండటంతో పోలీసుల సూచనమేరకు పంపించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కృష్ణాగౌడ్, నాయకులు శివాంజనేయులు, అమర్‌సింగ్, ఎల్లం, శేఖులు, ప్రవీణ్‌కుమార్, శేఖర్‌గుప్తా, కిషోర్‌గౌడ్, బాబర్, శంకర్‌నాయక్, రాజు, మోతిలాల్‌గౌడ్, మానిక్యారెడ్డి, రవి, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు మండల కేంద్రం శివ్వంపేటలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై కట్టెల పొయ్యిపై వంటచేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ హరికృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, నాయకులు లాయక్, కృష్ణారావు, వీరేశ్, మైసయ్యయాదవ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ నర్సాపూర్ జాతీయ రహదారిపై నిరసన చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గౌరీశంకర్‌గుప్తా, మెదక్ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, వై మాందాపూర్ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కొల్చారం, కిష్టాపూర్, వెంకటాపూర్ గ్రామాల సర్పంచ్‌లు ఉమాదేవి, గోదావరి, కిష్టయ్య, నాయకులు వెంకట్ గౌడ్, దుర్గేష్, నర్సింలు, గౌరీ శంకర్, సిద్ధి రాములు, సందీప్, చిన్నఘనాపూర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తి, మాసాయిపేటలో ఆ పార్టీ నాయకులు నిరసన చేశారు. ఖాళీ గ్యాస్ సిలిండర్‌లు నెత్తిన పెట్టుకొని కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళనలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మదుసూధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, నర్సింలు, మల్లేశం గౌడ్, శంకర్‌యాదవ్, కృష్ణాగౌడ్, ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): వంటచేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కౌడిపల్లి(నర్సాపూర్): రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు, ప్రజలు



కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో..



వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో..

విద్యార్థులు ఇష్టంతో శ్రద్ధగా చదవాలి



అధ్యాపకులతో విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులు ఇష్టంతో శ్రద్ధగా చదివి అభివృద్ధిలోకి రావాలని ప్రిన్సిపాల్ వెంకటరామారావు తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాట, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే సాధించలేని ఏది లేదన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులు సైతం డిగ్రీ ఆపై చదువులో ఏకాగ్రత పెరిగి ఉన్నత స్థానానికి చేరుకున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు మణికాంత్, సురేందర్‌రెడ్డి, దుర్గయ్య, మంగమ్మ, శ్రీలత, శ్రీకాంత్, గిరిధర్, చంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోరంలేక మండల సమావేశం వాయిదా

చేగుంట(తూప్రాన్): ఎంపీటీసీ సభ్యుల కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. శుక్రవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. 13 మంది ఎంపీటీసీలు ఉండగా కేవలం నలుగురు ఎంపీటీసీలు శోభ, లత, భాగ్యమ్మ, రవిలు మాత్రమే హాజరయ్యారు. సమావేశం నిర్వహించేందుకు 8 మంది సభ్యుల అవసరం ఉండటంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ఆనందమేరి తెలిపారు. శనివారం రోజున సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈమేరకు సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ గురువారం పాఠశాలను సందర్శించిన టీఎంఆర్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత, తాగునీటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలో అటెండర్‌ను నియమించకపోవడం, పాఠశాలలో నెలకొన్న సమస్యలపై స్పందించాల్సిన ఎంఈఓ తాము ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించకుంటే ధర్నా ఉధృతంగా చేస్తామంటూ ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, దుర్గయ్య, రాజు, గంగా రాములు, ఏసుతో పాటు తదితరులు పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

◆ సమయం వృథా చేయకూడదు

చిలప్‌చెడ్(నర్సాపూర్): పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు సమయం వృథా చేయకుండా, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పూర్వ విద్యార్థులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, గతంలో అదే పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విఠల్, ఉపాధ్యాయ సిబ్బంది రమేశ్, ఆదినారాయణ, పూర్వ విద్యార్థులు సుధాకర్, ప్రవీణ్‌కుమార్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ పంటరుణాలపై అవగాహన సదస్సు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని ఖాజీపేట గ్రామంలో శుక్రవారం రైతులకు పంట రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్‌లోని ఎస్‌బీఐ ఏడీబీ మేనేజర్ సత్యనారాయణ హాజరై మాట్లాడారు. రైతులు తీసుకున్న పంట రుణాలకు సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, ఖాజీపేట సర్పంచ్ మదన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

◆ ప్రభుత్వ భూమిని కాపాడాలి

మనోహరాబాద్(తూప్రాన్): తమ గ్రామ ప్రభుత్వ భూమిని కాపాడాలని కొండాపూర్ గ్రామస్తులు శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ హేమలతకు వినతి పత్రం అందజేశారు.

◆ పట్టా భూమి పరిశీలన

శివంపేట(నర్సాపూర్): పట్టా భూమికి సంబంధించి హద్దుల నిర్ధారణకు శుక్రవారం అటవీ, రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. మండల పరిధిలోని కొంతంపల్లికి చెందిన శివయ్య పట్టా భూమి సర్వే నెంబర్ 349లో ఎకరా 37 గుంటలకు సంబంధించి భూమి నిర్ధారణకు ఆర్డీఓ సాయిరాం, జిల్లా అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్, సర్వేయర్ యాదగిరి పరిశీలించారు. పట్టా భూమికి సంబంధించిన వివరాలు ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు.

◆ బోరుబావి తవ్వకం

చేగుంట(తూప్రాన్):
ఎమ్మెల్యే రఘునందన్‌రావు సొంత డబ్బులతో మండలంలోని కరీంనగర్ గ్రామంలో శుక్రవారం బోరుబావిని తవ్వించారు. బీజేపీ నాయకులు, గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు నాగరాజు, గ్రామ యూత్ సభ్యులు ఉన్నారు.

◆ ఫ్లెక్సీ వివాదం

చిలప్‌చెడ్(నర్సాపూర్): కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీ చింపేయడం సరైంది కాదని ఎస్ఐ మహ్మద్‌గౌస్ అన్నారు. గురువారం రాత్రి ఆయన సోమక్కపేట్ గ్రామంలో ఫ్లెక్సీ ధ్వంసం చేసిన వారిపై విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని సోమక్కపేట్ గేటు వద్ద మండల కాంగ్రెస్ నాయకులు శివరాత్రి, ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకున్నారు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఫ్లెక్సీని పూర్తిగా ధ్వంసం చేశారు. దీంతో మండల కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, విచారణ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పిల్లుట్లలో మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడి జన్మదినం పురస్కరించుకొని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఫ్లెక్సి చిరిగిపోవడంతో స్థానిక బీజేపీ నాయకులు చించేశారని పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని దర్యాప్తు చేయడంతో పాటు ఇరువర్గాలను విచారించారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న రాములు

రామాయంపేట(మెదక్): ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తపస్ రాష్ట్ర నాయకులు రాగి రాములు ఆరోపించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిస్తూ ఆయన తపస్ ప్రతినిధులతో కలిసి మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తపస జిల్లా అధ్యక్షుడు ఎల్లం, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, రఘు, కృష్ణమూర్తి, మెట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం



శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ మండలంలోని వెంకటాపూర్ అగ్రహారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నవనీత, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్, సర్పంచ్ రేణుకా, ఉప సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు ఆంజనేయులు, కుమార్‌గౌడ్, నీలగిరి, పీహెచ్‌సీ సిబ్బంది, కంటి వైద్య సిబ్బంది తదితరులున్నారు.

నేడు ఇంటర్ విద్యార్థులకు ఎథిక్స్, పర్యావరణ పరీక్షలు

పెద్దశంకరంపేట(మెదక్): ఇంటర్ విద్యార్థులకు శనివారం ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్‌పై పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. దీంతోపాటు ఈ నెల 6న పర్యావరణంపై పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం చర్యలు

పెద్దశంకరంపేట(మెదక్): మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు త్వరలో అందజేసే న్యూట్రీషన్ కిట్లపై అవగాహన కల్పించారు. అనంతరం పౌష్టికాహార కిట్లకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను వారికి అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు వికాస్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, నాయకులు ఆర్ఎస్.సంతోశ్, సిబ్బంది యాదయ్య, హర్ష, సాయిలు, రామ్మోహన్ తదితరులున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెదక్, హవేళిఘనాపూర్ మండలాల్లో పర్యటించారు. మక్తాభూపతిపూర్ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించే హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే హవేళిఘనాపూర్ మండలం రాయిన్‌చెర్వు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మారిన పోలీస్ అధికారుల ఫోన్ నంబర్లు

మెదక్ మున్సిపాలిటీ: జిల్లాలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు మరోసారి మారాయని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పోలీస్ అధికారుల వద్ద ఉన్న అధికారిక ఫోన్ నంబర్లు ఇకపై పనిచేయవన్నారు. ప్రజలు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే నూతనంగా కేటాయించిన ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు.

ఎస్పీ	8712657900
జిల్లా అదనపు ఎస్పీ	8712657901
అదనపు ఎస్పీ ఆపరేషన్	8712657902
మెదక్ డీఎస్పీ	8712657903
మెదక్ డీఎస్పీ ఆఫీస్	8712657967
తూప్రాన్ డీఎస్పీ	8712657904
తూప్రాన్ డీఎస్పీ ఆఫీస్	8712657968
ఏఆర్ డీఎస్పీ	8712657905
ఏఆర్ డీఎస్పీ ఆఫీస్	8712657969
సీఐడీసీఆర్‌బి	8712657908
ఎస్‌బీసీఐ	8712657909
ఈఈసీఐ	8712657910
మెదక్ పట్టణ సీఐ	8712657913
మెదక్ పట్టణ సీఐ ఆఫీస్	8712657878
మెదక్ పట్టణ ఎస్ఐ -1	8712657914
మెదక్ పట్టణ ఎస్ఐ-2	8712657915

రామాయంపేట సర్కిల్ :	
రామాయంపేట సర్కిల్	8712657873
సీఐ రామాయంపేట	8712657933
ఎస్ఐ-1 రామాయంపేట	8712657934
ఎస్ఐ-2 రామాయంపేట	8712657935
ఎస్ఐ చేగుంట	8712657936
ఎస్ఐ శంకరంపేట్-ఆర్	8712657937
ఎస్ఐ నార్సింగి	8712657938
ఎస్ఐ నిజాంపేట్	8712657939

తూప్రాన్ సర్కిల్	
తూప్రాన్ సర్కిల్ ఆఫీస్	8712657872
సీఐ తూప్రాన్	8712657927
ఎస్ఐ తూప్రాన్	8712657928
ఎస్ఐ-2 తూప్రాన్	8712657929
ఎస్ఐ శివంపేట్	8712657930
ఎస్ఐ వెల్దుర్తి:	8712657931
ఎస్ఐ మనోహరాబాద్	8712657932

అల్లాదుర్గం సర్కిల్	
అల్లాదుర్గం సర్కిల్ ఆఫీస్	8712657875
సీఐ అల్లాదుర్గం	8712657922
ఎస్ఐ అల్లాదుర్గం	8712657923
ఎస్ఐ పెద్దశంకరంపేట్	8712657924
ఎస్ఐ టేక్మాల్	8712657925
ఎస్ఐ రేగోడ్	8712657926

నర్సాపూర్ సర్కిల్	
నర్సాపూర్ సర్కిల్ ఆఫీస్	8712657874
సీఐ నర్సాపూర్	8712657940
ఎస్ఐ నర్సాపూర్	8712657941
ఎస్ఐ కౌడిపల్లి	8712657942
ఎస్ఐ చిలప్‌చెడ్	8712657943

మెదక్‌రూరల్ సర్కిల్			
మెదక్ రూరల్ సర్కిల్ ఆఫీస్	8712657871	రేగోడ్ పోలీస్ స్టేషన్	8712657886
సీఐ మెదక్ రూరల్	8712657916	తూప్రాన్ పోలీస్ స్టేషన్	8712657887
ఎస్ఐ మెదక్ రూరల్	8712657917	శివ్వంపేట పోలీస్ స్టేషన్	8712657889
ఎస్ఐ మెదక్ రూరల్-2	8712657918	వెల్దుర్తి పోలీస్ స్టేషన్	8712657890
ఎస్ఐ కొల్చారం	8712657919	మనోహరాబాద్ పోలీస్ స్టేషన్	8712657891
ఎస్ఐ పాపన్నపేట్	8712657920	రామాయంపేట పోలీస్ స్టేషన్	8712657892
ఎస్ఐ హవేలిఘనాపూర్	8712657921	చేగుంట పోలీస్ స్టేషన్	8712657893
మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్	8712657878	శంకరంపేట-ఆర్ పోలీస్ స్టేషన్	8712657894
మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్	8712657879	నార్సింగి పోలీస్‌స్టేషన్	8712657895
కుల్చారం పోలీస్ స్టేషన్	8712657880	నిజాంపేట్ పోలీస్ స్టేషన్	8712657896
పాపన్నపేట పోలీస్ స్టేషన్	8712657881	నర్సాపూర్ పోలీస్ స్టేషన్	8712657897
హవేళిఘనపూర్ పోలీస్ స్టేషన్	8712657882	కౌడిపల్లి పోలీస్ స్టేషన్	8712657898
అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్	8712657883	చిలిప్‌చెడ్ పోలీస్ స్టేషన్ –	8712657899
శంకరంపేట–ఎ పోలీస్ స్టేషన్	8712657884	పోలీస్ కంట్రోల్ రూమ్	8712657888
టేక్మాల్ పోలీస్ స్టేషన్	8712657885	జిల్లా షీ టీం	8712657963
		భరోసా సెంటర్ ఇన్‌చార్జ్	8712657964

ఆరోగ్య పథకం సద్వినియోగం చేసుకోవాలి



ఆరోగ్య కార్డును అందిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి కోరారు. శుక్రవారం చిన్నశంకరంపేట పీహెచ్‌సీలో గర్భిణులు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పథకం ద్వారా వచ్చే డబ్బులను పౌష్టికాహారం కొనుగోలు కోసమే వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి, సర్పంచ్ రాజిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెచ్ఎం మృతి



శ్రీనివాసరావు(ఫైల్)

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని చిన్నఘనపూర్ ఉన్నత పాఠశాల పీజీ హెచ్ఎంగా పనిచేస్తున్న మేడి శ్రీనివాసరావు(54) అనారోగ్యంతో మృతి చెందినట్టు మండల విద్యాధికారి నీలకంఠం శుక్రవారం ఒక ప్రకటనతో తెలిపారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూనే పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ వచ్చారన్నారు. శ్రీనివాసరావుకు భార్య, కుమారుడు కూతురు ఉన్నట్లు తెలిపారు.

ప్రైవేటుకు దీటుగా విద్యా బోధన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

నర్సాపూర్: ప్రైవేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్య అందుతుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రవీందర్ చెప్పారు. శుక్రవారం కాలేజీ వార్షికోత్సవంతో పాటు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్, కాలేజీ లెక్చరర్లు జ్యోత్స్న, ప్రణీత్, రాజేశ్వర్, వీరాంజనేయులు, కళింగరెడ్డి, రూపా, నాగరాజు, అతిక్‌ఫాతిమా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీలో బీజేపీ కార్యకర్తలు

రామాయంపేట(మెదక్): రెండు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించనందుకు నార్సింగి మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలు శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రోడ్డుపై టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహంకాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మైలారం లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు హరిబాబు, బీసీ మోర్చా మండలాధ్యక్షుడు పోచమ్మల స్వామి పాల్గొన్నారు.